MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com



వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,

SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissions, LRS, BRS, Tax Assesments

Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.

GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions

H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

క్రైమ్ THE మిర్రర్ ®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
ఆదివారం 27-09-2026 | పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్



# గత ప్రభుత్వం పదేళ్లలో ఒక్క రేషన్ కార్డ్డు ఇవ్వలేదు

## స్వతంత్ర భారతదేశ చరిత్రలో ఒక వినూత్న పథకం తెచ్చాం

- గత ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు మంజూరు చేయలేదు
- నేరెడుచర్లలో స్మార్ట్ రేషన్ కార్డు పంపిణీ
- దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలో సన్నబియ్యం పథకం
- సన్న బియ్యం పథకంతో పేదలకు చేయూత
- పేదలకు కడుపునిండా అన్నం పెట్టే సన్న బియ్యం పథకం సంతృప్తినిచ్చింది
- రాష్ట్ర పౌరసరఫరాలు, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

2లో

పేదలకు కడుపునిండా అన్నం పెట్టే సన్న బియ్యం పథకం ఎంతో సంతృప్తినిచ్చిందని రాష్ట్ర భారీ నీటిపారుదల మరియు ఆహార పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ఆదివారం నేరేడుచర్ల పట్టణంలోని ఎస్కేఎస్ ఫంక్షన్ హాల్ లో నేరేడుచర్ల, గరిడేపల్లి, పాలకవీడు మండలాల చెందిన అర్హులైన లబ్ధిదారులకు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తో కలిసి ఆయన స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వతంత్ర భారతదేశ చరిత్రలో ప్రజలకు సన్న బియ్యం పంపిణీ చేసిన ఏకైక ప్రభుత్వం తమ ప్రభుత్వమని అన్నారు. దేశంలో అధికారంలో ఉన్న ఏ రాష్ట్రంలోనూ సన్నబియ్యం పథకం లేదన్నారు. గత ప్రభుత్వం పదేళ్లలో ఒక్క తెల్ల రేషన్ కార్డు ఇవ్వలేదని వ్యక్తం చేశారు. తమ పార్టీ అధికారంలోకి వచ్చాక 16,32,810 కొత్త రేషన్ కార్డులు మంజూరు చేశామన్నారు.

---

### నాకు కండ్లు కనబడతలేవయ్యా అని ఒకరంటే..

# నీ వల్లే కండ్లు ఆపరేషన్ చేయించుకుంటున్నయ్యా అంటూ మరొక తల్లి మురిపెపు ముచ్చట

2లో



- మమ్మల్ని పెద్దకొడుకు లెక్క చూసుకుంటున్నవంటూ చనువుతో రాజ్ గోపాల్ రెడ్డి చేతిని తాకాలని ముడుతలు పడ్డ ప్రతి చేయి ఆరాటం
- నారాయణ్ పూర్ మండల కేంద్రంలో 17 వ విడత ఉచిత కంటి వైద్య శిబిరంలో ఆత్మీయ పలకరింపులు ఆరోగ్యం పై ఆరాలతో ముసలోళ్లతో ముచ్చటించిన రాజ్ గోపాల్ రెడ్డి

---

# సూరారంలో అగ్నిప్రమాదం.. 'రైతు కుటుంబానికి కన్నీటి కష్టం'

- షార్ట్ సర్క్యూట్‌తో క్షణాల్లో చెలరేగిన మంటలు
- ఇంటి సామాగ్రి, వ్యవసాయ పరికరాలు పూర్తిగా దగ్ధం
- సుమారు రూ.5 లక్షల మేర ఆస్తి నష్టం
- యువకుల సకాల స్పందనతో తప్పిన పెను ప్రమాదం
- బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలి
- ప్రభుత్వ సాయం కోసం బాధిత కుటుంబం విజ్ఞప్తి



3లో

# గత ప్రభుత్వం పదేళ్లలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదు




**క్రైమ్ మిర్రర్, నేరేడుచర్ల :** తెలంగాణలో మొత్తం కలిపి 1,06,28,092 రేషన్ కార్డులు ఉన్నాయని, దీంతో 3,42,57,109 మంది ఆహార భద్రత లబ్ధి పొందనున్నట్లు తెలిపారు. సూర్యాపేట జిల్లాలో మొత్తం కలిపి 3,72,658 రేషన్ కార్డులు ఉన్నాయని తెలిపారు. హుజూర్నగర్ నియోజకవర్గంలో మొత్తం రేషన్ కార్డుల 1,08,011 ఉండగా ఈ రోజు కొత్తగా గరిడేపల్లి మండలంలో 20,258, పాలకీడు మండలంలో 9,095, నేరేడుచర్ల మండలంలో 14035 రేషన్ కార్డులు పంపిణీ చేయడం జరిగిందని మంత్రి అన్నారు. సన్న బియ్యం పంపిణీతో పేద ప్రజలకు కడుపునిండా భోజనం పెడుతున్నామని గత ప్రభుత్వం హయాంలో ఇచ్చిన దొడ్డుబియ్యం కోళ్ల ఫారాలు, బీర్ల తయారీ, రైస్ మిల్లర్లు అక్రమాలకు పాల్పడానికి ఉపయోగపడ్డాయని తమ ప్రభుత్వం అర్హులైన ప్రతి పేదవాడికి తెల్ల రేషన్ కార్డు ఇచ్చి, ప్రతి ఒక్క మనిషికి 6 కిలోల చొప్పున ఉచిత బియ్యం అందిస్తున్నామని రాష్ట్రంలో 85% మంది జనాభా కు కడుపునిండా అన్నం పెట్టే పథకం పెట్టడం చాలా సంతృప్తినిచ్చిందని అన్నారు.జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ మాట్లాడుతూ సన్న బియ్యం పథకం హుజూర్నగర్ లో అదేవిధంగా కొత్త రేషన్ కార్డులను తిరుమలగిరి నుండి రెండు మన జిల్లా నుండి ప్రారంభించుకోవటం చాలా సంతోషకరమైన విషయమని, అర్హులై ఉండి ఎవరికైనా కార్డు రానివారికి దరఖాస్తు చేసుకున్నచో కొత్త రేషన్ కార్డులు ఇప్పించడం జరుగుతుందని కలెక్టర్ అన్నారు.ఈ కార్యక్రమంలో , పేరిక కార్పొరేషన్ చైర్మన్ దొంగరి వెంకటేశ్వర్లు, రాష్ట్ర అగ్రికల్చర్ కమిటీ సభ్యులు చెవిటి వెంకన్న,జిల్లా ఎస్పీ కే నరసింహ, హుజూర్ నగర్ ఆర్డీఓ శ్రీనివాసులు, నేరేడుచర్ల మున్సిపల్ చైర్మన్ కొణతం చిన వెంకట్ రెడ్డి,వైస్ చైర్మన్ నూకల సందీప్ కుమార్ రెడ్డి, నేరేడుచర్ల, పాలకవీడు, గరిడేపల్లి, తహసిల్దార్ సైదులు, వాజిద్,స్రవంతి, మున్సిపల్ కమిషనర్ నాగరాజు,ప్రజా ప్రతినిధులు, వివిధ గ్రామాల సర్పంచులు, అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# నాకు కండ్లు కనబడతలేవయ్యా అని ఒకరంటే..నీ వల్లే కండ్లు ఆపరేషన్ చేయించుకుంటున్నయ్యా అంటూ మరొక తల్లి మురిపెపు ముచ్చట

**క్రైమ్ మిర్రర్ సంస్థాన్ నారాయణపురం:** తన మాత్రుమూర్తి కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ పేరు మీద మునుగోడు నియోజకవర్గంలో ఏ ఒక్కరు కూడా కంటి సమస్యలతో బాదపడొద్దనే సదుద్దేశంతో నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్య శిబిరాలకు నియోజకవర్గ వ్యాప్తంగా మంచి స్పందన వస్తోంది..ఇప్పటి వరకు 16 ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహించి 12306 మందికి కంటి పరీక్షలు చేయించి 2673 మందికి కంటి ఆపరేషన్లు పూర్తి చేసి, 5522 మందికి కండ్ల జోళ్లు పంపిణీ చేశారు... ఆదివారం 17 వ విడత ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సంస్థాన్ నారాయణ్ పూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు..ఈ ఉచిత కంటి వైద్య శిబిరాన్ని శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి తన మాత్రుమూర్తి కోమటిరెడ్డి సుశీలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ప్రారంబించారు... మొత్తం 5 కౌంటర్లలో కండ్లను పరీక్షించుకుంటున్న వృద్దులను , మహిళలను ఆత్మీయంగా పలకరిస్తూ వైద్య శిబిరం జరుగుతున్నతీరును పరిశీలించారు.. ఆపరేషన్లకు ఎంపికైన వృద్దులను వృద్ధ మహిళలను ఆత్మీయంగా పలకరిస్తూ నేనున్నానని భరోసా ఇచ్చారు.. ఒక వృద్ధ మహిళకు బీపీ పెరుగుతున్న తీరును చూసి ఆమెను కూర్చొబెట్టుకుని దగ్గరుండి పరీక్షలు చేయించారు..వైద్య శిబిరానికి వచ్చిన ప్రతి ఒక్కరికి భోజన సదుపాయం కల్పించి ప్రతి ఒక్కరు తిన్నారా లేదా అని దగ్గరుండి చూసుకున్నారు.. ఆదివారం జరిగిన 17 వవిడత కంటి వైద్య శిబిరంలో 976 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా వారిలో 183 మంది కంటి ఆపరేషన్లకు ఎంపికయ్యారు..వీరిలో 111 మందిని వెంటనే హైదరాబాద్ లోని శంకరా కంటి ఆసుపత్రికి పంపించారు..ఫీనిక్స్ ఫౌండేషన్ , శంకరా కంటి ఆసుపత్రి వారి సహకారంతో కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఈ ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహిస్తోంది. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శ్రీనివాస్ నాయక్, మాజీ ఎంపీపి గుత్తా ఉమా ప్రేమ్ చందర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి బుజ్జి, దోనూరి జైపాల్ రెడ్డి, చిలక రాజు రాజు, ముద్దంగుల నరసింహ, బిక్షపతి నాయక్, మాధవరెడ్డి, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.





# పాలమూరు ప్రాజెక్టుల పూర్తి కోసం మరో పోరాటం

**రైతులు, ప్రజలు మరో ఉద్యమానికి సిద్ధం కావాలి**

**మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణ**

దశాబ్దాలుగా ప్రారంభించిన పాలమూరు ప్రాజెక్టులు నేటికీ పూర్తిస్థాయిలో పూర్తికాకపోవడం పట్ల మహబూబ్‌నగర్ పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణ ఆవేదన వ్యక్తం చేశారు. పాలమూరు ప్రాజెక్టుల పూర్తి కోసం ప్రజలు, రైతులు మరో పోరాటానికి సిద్ధం కావాలని ఆమె పిలుపునిచ్చారు. పాలమూరు ప్రాజెక్టులను పక్కనపెట్టి దిండి ప్రాజెక్టు ద్వారా నల్గొండ జిల్లాకు నీటిని తరలించే ప్రక్రియను వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ ఉమ్మడి పాలమూరు జిల్లా ప్రాజెక్టుల సాధన సమితి ఆధ్వర్యంలో చేపట్టిన పాదయాత్రకు నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తిలో ఎంపీ డీకే అరుణ సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా పాదయాత్రలో పాల్గొన్న రైతులు, ప్రజలను ఉద్దేశించి ఆమె మాట్లాడారు. ఉమ్మడి పాలమూరు జిల్లా ప్రజల చిరకాల ఆకాంక్ష అయిన ప్రాజెక్టులను ముందుగా పూర్తి చేసి ఈ ప్రాంత రైతుల పొలాలకు సాగునీరు అందించాలని డీకే అరుణ డిమాండ్ చేశారు. పాలమూరు జిల్లాకు చెందిన వ్యక్తికి ముఖ్యమంత్రిగా పనిచేసే అవకాశం తొలిసారిగా లభించిందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ ప్రాంత రైతుల సమస్యలను దృష్టిలో పెట్టుకుని కల్వకుర్తి ఎత్తిపోతల పథకంతో పాటు పెండింగ్‌లో ఉన్న ఇతర పాలమూరు ప్రాజెక్టులను పూర్తి చేయాలని కోరారు. కల్వకుర్తి ఎత్తిపోతల పథకాలను పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకువచ్చి ముందుగా ఉమ్మడి పాలమూరు జిల్లా రైతుల పంట పొలాలను తడిపిన అనంతరం నల్గొండ జిల్లాకు నీటిని అందిస్తే తమకు ఎలాంటి అభ్యంతరం లేదని ఆమె స్పష్టం చేశారు. నీటి వినియోగంలో ఉమ్మడి పాలమూరు జిల్లాకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని డీకే అరుణ డిమాండ్ చేశారు. దిండి ప్రాజెక్టుకు నీటిని తరలించాలని నల్గొండ జిల్లా నేతలు గతంలో ఎప్పుడూ ఉద్యమాలు చేయలేదని, అయితే పాలమూరు రైతులు తమ సాగునీటి హక్కుల కోసం ఎన్నో సంవత్సరాలుగా పోరాటాలు చేస్తున్నప్పటికీ పాలకులు పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. పాలమూరు రైతుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించి, పెండింగ్ ప్రాజెక్టుల పనులను వేగవంతం చేయాలని ఆమె కోరారు. మహబూబ్‌నగర్ జిల్లా వాసిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ ప్రాంత రైతుల బాధ్యతను తీసుకుని పాలమూరు ప్రాజెక్టులను పూర్తి చేసి రైతాంగానికి మేలు చేయాలని ఎంపీ డీకే అరుణ విజ్ఞప్తి చేశారు. ప్రాజెక్టుల సాధన కోసం చేపట్టిన ఉద్యమానికి రైతులు, ప్రజలు పెద్దఎత్తున మద్దతు ఇవ్వాలని ఆమె కోరారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల రైతులు జేఏసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# హరిహర దేవస్థానం వృషభాద్రి సంజయ్ కాలనీ నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక...



**దేవరకొండ టౌన్ సెప్టెంబర్ 27 క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:** హరిహర దేవస్థానం సంజయ్ కాలనీ శనివారం రోజు నూతన కమిటీ ఏకగ్రీవంగా జరిగింది ఈ కమిటీ లో అధ్యక్షులుగా జింకల లింగయ్య , ముఖ్య సలహాదారులు గా వనం నరసింహ , జింకల మల్లయ్య, గౌరవ అధ్యక్షులు గా దాసపత్రి జగదీశ్వర్, మీడియా సలహాదారులు గా ముసిని అంజన్ కుమార్ ఉపాధ్యక్షులు గా మన్న యాదగిరి ముసిని సత్తయ్య , వెలిజాల సురేష్, జింకల మధు, ప్రధాన కార్యదర్శిగా జెల్ల ఆంజనేయులు, కోశాధికారి గా గుండు సురేష్ ,సహాయక కార్యదర్శులుగా నీల నవీన్ బూసరాజు కుమార్ పగిడిమర్రి శివ వనం మహేష్ లు, ఈవెంట్ ఆర్గనైజర్ గా జింకల భాను బొడ్డుపల్లి అరవింద్ లు, కమిటీ లో కార్యవర్గ సభ్యులు గా వనం శ్రావణ్ కుమార్ నీల చంద్రయ్య నేలపట్ల సైదులు మంగిలిపల్లి నరసింహ నరాల శ్రీకాంత్ పున్న రమేష్ రాసమల్ల నాగయ్య వేలిజాల శ్రీను గడుసు శ్రీనివాస్ గుండు నరేష్ ఏలె జగదీశ్వర్ రాగిశెట్టి మనోహర్ మంగిలిపల్లి కొండయ్య జింకల నరేష్ గడిగ వెంకటయ్య సూరెపల్లి సూర్యనారాయణ సూరెపల్లి రాజా రమేష్ దాసపత్రి రాములు నూతన కమిటీ లో ఉన్నారు అలాగే ఈ కార్యక్రమంలో భక్తులు తదితరులుపాల్గొన్నారు..

## గంగారంలో ఘనంగా గణేష్ నిమజ్జనోత్సవం..

**రూ.53,001కు లడ్డూ వేలం.. దొంతి రవిశంకర్ ముదిరాజ్ కైవసం..**

**శ్రీకృష్ణ యూత్ ఆధ్వర్యంలో వేడుకలు.. పెద్ద సంఖ్యలో పాల్గొన్న గ్రామస్తులు..**

**క్రైమ్ మిర్రర్ :** శేరిలింగంపల్లి నియోజకవర్గం గంగారం గ్రామంలో శ్రీకృష్ణ యూత్ ఆధ్వర్యంలో గణేష్ నిమజ్జనోత్సవం శనివారం భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగింది. వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం గణేష్ విగ్రహాన్ని గ్రామంలో ఊరేగింపుగా తీసుకెళ్లి నిమజ్జనం చేశారు. లడ్డూ వేలంలో ఉత్సాహం. గణేష్ లడ్డూ వేలం పాట ఉత్సాహంగా సాగింది. గ్రామస్తులు, యువత ఆసక్తిగా పాల్గొనగా లడ్డూకు మంచి డిమాండ్ ఏర్పడింది. చివరకు రూ.53,001 లకు దొంతి రవిశంకర్ ముదిరాజ్ లడ్డూను కైవసం చేసుకున్నారు. ఊరేగింపు సమయంలో భక్తులు, యువత ఉత్సాహంగా నినాదాలు చేయడంతో గ్రామంలో పండగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో సాయి కిషోర్, దొంతి సాయి కృష్ణ, విశ్వతేజ తో పాటు శ్రీకృష్ణ యూత్ సభ్యులు, గ్రామ పెద్దలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# సూరారంలో అగ్నిప్రమాదం.. 'రైతు కుటుంబానికి కన్నీటి కష్టం'

- షార్ట్ సర్క్యూట్‌తో క్షణాల్లో చెలరేగిన మంటలు
- ఇంటి సామాగ్రి, వ్యవసాయ పరికరాలు పూర్తిగా దగ్ధం
- సుమారు రూ.5 లక్షల మేర ఆస్తి నష్టం
- యువకుల సకాల స్పందనతో తప్పిన పెను ప్రమాదం
- బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలి
- ప్రభుత్వ సాయం కోసం బాధిత కుటుంబం విజ్ఞప్తి


**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం సూరారం గ్రామంలో ఆదివారం ఉదయం షార్ట్ సర్క్యూట్ కారణంగా భారీ అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన వ్యవసాయ కుటుంబ సభ్యుడు గంగారపు నగేష్ ఇంట్లో అకస్మాత్తుగా మంటలు చెలరేగడంతో ఇంట్లోని సామగ్రి, వ్యవసాయానికి సంబంధించిన పరికరాలు మంటల్లో పూర్తిగా దగ్ధమయ్యాయి. ఈ ప్రమాదంలో సుమారు రూ.5 లక్షల మేర ఆస్తి నష్టం వాటిల్లినట్లు బాధిత కుటుంబం తెలిపింది. ప్రమాదం జరిగిన సమయంలో ఇంట్లో కుటుంబ సభ్యులు ఎవరూ లేకపోవడంతో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు. ఇంటి నుంచి పొగలు, మంటలు రావడాన్ని గమనించిన స్థానికులు వెంటనే అప్రమత్తమై కాలనీ యువకులకు సమాచారం అందించారు.

### యువకుల సాహసోపేత చర్యతో అదుపులోకి మంటలు

సమాచారం తెలిసిన వెంటనే కాలనీకి చెందిన యువకులు సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను ఆర్పేందుకు తీవ్రంగా ప్రయత్నించారు. సకాలంలో స్పందించి మంటలను అదుపులోకి తీసుకురావడంతో ప్రమాదం మరింత విస్తరించకుండా నివారించగలిగారు. దీంతో చుట్టుపక్కల ఇళ్లకు మంటలు వ్యాపించకుండా పెను ప్రమాదం తప్పింది.

### సుమారు రూ.5 లక్షల వరకు ఆస్తి నష్టం

అగ్ని ప్రమాదంలో ఇంట్లోని విలువైన సామగ్రితో పాటు వ్యవసాయ పరికరాలు, ఇతర వస్తువులు కాలిపోయినట్లు బాధిత కుటుంబం తెలిపింది. వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్న





కుటుంబానికి ఈ నష్టం తీవ్ర ఆర్థిక భారంగా మారింది. ఇంటి సామగ్రి, వ్యవసాయ పనిముట్లు దగ్ధం కావడంతో కుటుంబం తీవ్ర ఆవేదనకు గురైంది.

### అధికారులు పరిశీలించి ఆదుకోవాలని విజ్ఞప్తి

అగ్ని ప్రమాదంపై సంబంధిత రెవెన్యూ, విద్యుత్, అగ్నిమాపక శాఖల అధికారులు స్పందించి సంఘటనా స్థలాన్ని పరిశీలించాలని గ్రామస్థులు కోరుతున్నారు. నష్టాన్ని అధికారికంగా అంచనా వేసి, ప్రభుత్వ నిబంధనల ప్రకారం బాధిత కుటుంబానికి అత్యవసర ఆర్థిక సహాయం, నష్టపరిహారం అందించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. వ్యవసాయ కుటుంబానికి చెందిన నగేష్ కుటుంబం ఇప్పటికే భారీ నష్టాన్ని చవిచూసిన నేపథ్యంలో అధికారులు మానవతా దృక్పథంతో స్పందించి తక్షణ సహాయం అందించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

# క్రిష్ణగిరి పాదాలగుట్టకు భక్తుల తాకిడి

**శ్రీ రాధాకృష్ణ ఆలయ క్షేత్రంలో. గిరిప్రదక్షణ.. అన్న ప్రసాద వితరణ. భక్తుల భజనలు..**

**పురాతన ఆలయాల అభివృద్ధి చేస్తున్న నరేష్ కుమార్ ను సన్మానించిన లాయర్ గిరిధర్**

**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి:** సనాతన విశిష్టతను సంతరించుకున్న గుబ్బిడి పత్తే పురం గ్రామంలోని క్రిష్ణగిరి పాదాల గుట్టకు పలు ప్రాంతాల భక్తుల తాకిడి ఎక్కువ అవుతుంది. పౌర్ణమి సందర్భంగా శనివారం సాయంత్రం వరకు శ్రీ రాధాకృష్ణ ఆలయ క్షేత్రంలో అభిషేక పూజలు పాదాల దర్శనాలు భజనలతో మారుమోగిపోయింది. ఉదయం 10 గంటలకు ప్రారంభమైన గోమాత సహిత శ్రీ రాధాకృష్ణ విగ్రహానికి అలాగే గుట్టపై ఉన్న కృష్ణ పాదాలకు భక్తుల అభిషేక పూజలు చేశారు. మోమిన్ పేట మండలం వెంకతల గ్రామానికి చెందిన మహిళా బృందం భక్తులు రాధాకృష్ణ ఆలయ క్షేత్రంలో భజన చేయడం చూపరులను ఎంతో ఆకట్టుకుంది. అనంతరం నగరానికి చెందిన సనాతన ధర్మం హైందవ జాతి ప్రచారకర్త లాయర్ బి గిరిధర్ ఆయన సతీమణి రమ్య ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా లాయర్ బి గిరిధర్

### బ్లూ స్మూమ్ బేబీ డే కేర్ అండ్ ప్లే స్కూల్ ప్రిన్సిపల్ బి సరితలు

మాట్లాడుతూ పచ్చని పంట పొలాల మధ్య ఉన్న ఈ పురాతన క్రిష్ణగిరి గుట్ట ఎంతో బాగుంది అన్నారు. క్రిష్ణగిరి పాదాలగుట్ట తిరిగి మళ్లీ పూర్వ వైభవాన్ని సంతరించుకోవడానికి నరేష్ కుమార్ కర్త కర్మ క్రియ కావడం ఆయన పూర్వజన్మ సుకృతం అన్నారు. అడ్డుచందీప్ప మరకత శివలింగ నామకరణ భక్తునిగా ఇటు రాధాకృష్ణ ఆలయ క్షేత్రం అభివృద్ధికి నరేష్ కుమార్ చేస్తున్న సేవలు అమోఘమని గ్రామస్తులు కూడా ఇలాగే అండగా ఉంటే గొప్ప క్షేత్రం గా మారుతుంది అన్నారు. ఈ ఊరికి మేము రావడానికి నరేష్ కుమార్ కారణమని దేవుడు ఒక్కోచోట ఒక్కొక్కరిని ఎంచుకుంటాడని అలాగే ఎన్నో గుడులకు ప్రచారం చేస్తూ చందిప్ప గుడి మాదిరిగా ఈ క్రిష్ణగిరి పాదాల గుట్టకు కూడా నరేష్ ని ఎంచుకోవడం దైవానుగ్రహం అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా నరేష్ కుమార్ ను వారు పూలమాలవేసి శాల తో సత్కరించడం జరిగింది. అనంతరం భాజపా ఎండోమెంట్ సెల్ ధార్మిక రంగారెడ్డి జిల్లా రూరల్ జాయింట్ కన్వీనర్ శంకర్పల్లి సేవా ఫౌండేషన్ అధ్యక్షులు ఆర్ నరేష్ కుమార్ మాట్లాడుతూ ప్రతి యువకుడు ఓ చత్రపతి శివాజీ లాగా ప్రతి మహిళ గా మారినప్పుడే మన భారతదేశం ముందు హైందవ జాతికి తల మాణికం అవుతుందని ఆ విధంగా ప్రతి ఒక్కరు ముందుకు సాగాలని తెలిపారు. అనంతరం అన్న ప్రసాద వితరణ చేసిన గ్రామ పెద్దలు రావులపల్లి రాజు దంపతులను మరియు ఎన్కతల మహిళా భజన బృందం నరేష్ కుమార్ శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు రావులపల్లి రామ లక్ష్మయ్య జంగయ్య ముదిరాజ్ రావులపల్లి జంగయ్య హరి శ్రీశైలం గౌడ్ వెంకటేష్ గౌడ్ , రాములు గౌడ్ శ్రీనివాస్ చరణ్ వినయ్ శ్రీనివాస్ ప్రశాంత్ విద్యార్థులు సాయి శృతి వైష్ణవి శంకర్పల్లి కి చెందిన మాణిక్యం మహిళలు గ్రామస్తులు పూజారి ఆదిత్య అశోక్ రావు తదితరులు పాల్గొన్నారు





# స్మార్ట్‌ఫోన్‌తోనే సృజనాత్మకతకు రెక్కలు



**మొబైల్ ఫిల్మ్‌మేకింగ్‌లో విద్యార్థులకు ప్రాక్టికల్ శిక్షణ**

**టాస్క్ సీఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి**

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని యువత తమ సృజనాత్మకతకు అనుగుణంగా వినియోగించుకోవాలని టాస్క్ సీఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి సూచించారు. విద్యార్థుల్లో సాంకేతిక నైపుణ్యాలతో పాటు సృజనాత్మక ఆలోచనలను పెంపొందించే లక్ష్యంతో హైదరాబాద్‌లోని టాస్క్ కార్యాలయంలో లి"మొబైల్ ఫిల్మ్‌మేకింగ్ అండ్ సినిమాటోగ్రఫీ"లిపై ఒకరోజు వర్క్‌షాప్ నిర్వహించారు. వివిధ కళాశాలలకు చెందిన 56 మంది విద్యార్థులు ఈ శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు. మొబైల్ ఫిల్మ్‌మేకింగ్, ఫోటోగ్రఫీ ప్రాథమిక అంశాలు, కెమెరా టెక్నిక్స్, ఫ్రేమింగ్, లైటింగ్, విజువల్ స్టోరీటెల్లింగ్, ప్రాథమిక సినిమాటోగ్రఫీ తదితర అంశాలపై విద్యార్థులకు నిపుణులు ప్రాక్టికల్ శిక్షణ అందించారు. స్మార్ట్‌ఫోన్‌తోనే నాణ్యమైన విజువల్స్‌ను రూపొందించడం, కథను ఆకట్టుకునే విధంగా చిత్రీకరించడం వంటి అంశాలను ప్రాక్టికల్‌గా వివరించారు. ఈ సందర్భంగా టాస్క్ సీఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి విద్యార్థులతో ముఖాముఖిగా మాట్లాడి వారి ఆసక్తులు, శిక్షణలో నేర్చుకున్న అంశాలు, భవిష్యత్ లక్ష్యాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకప్పుడు ఫిల్మ్‌మేకింగ్, ఫోటోగ్రఫీ కోసం ఖరీదైన కెమెరాలు, ప్రత్యేక పరికరాలు అవసరమయ్యేవని, ప్రస్తుతం చేతిలో ఉన్న స్మార్ట్‌ఫోన్‌తోనే మంచి కథను, ఆలోచనను, విజువల్‌ను ప్రపంచానికి చూపించే అవకాశం ఉందన్నారు. విద్యార్థులు కేవలం చదువుకే పరిమితం కాకుండా తమకు ఆసక్తి ఉన్న రంగాల్లో ప్రాక్టికల్ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. ఫోటోగ్రఫీ, ఫిల్మ్‌మేకింగ్, కంటెంట్ క్రియేషన్ వంటి రంగాల్లో నైపుణ్యం పెంచుకుంటే భవిష్యత్తులో ఉద్యోగ అవకాశాలతో పాటు స్వయం ఉపాధి అవకాశాలను కూడా అందిపుచ్చుకోవచ్చని తెలిపారు. వర్క్‌షాప్‌లో నేర్చుకున్న విషయాలను ఆచరణలో పెట్టినప్పుడే శిక్షణకు నిజమైన ఫలితం ఉంటుందని ఆయన పేర్కొన్నారు. కొత్త విషయాలు నేర్చుకోవాలనే ఆసక్తి, సృజనాత్మక ఆలోచన, నిరంతర సాధన ఉంటే యువతకు ఎన్నో అవకాశాలు అందుబాటులోకి వస్తాయని అన్నారు. అనంతరం వర్క్‌షాప్‌ను విజయవంతంగా పూర్తి చేసిన 56 మంది విద్యార్థులకు సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి చేతుల మీదుగా సర్టిఫికెట్లు అందజేశారు. విద్యార్థులతో కలిసి వర్క్‌షాప్‌పై చర్చించి, వారి భవిష్యత్ లక్ష్యాలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఫిల్మ్‌మేకింగ్ ట్రైనర్ రోషన్‌తో పాటు టాస్క్ ప్రతినిధులు, వివిధ కళాశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు.

# పోరాటమే ఊపిరిగా.. తెలంగాణ కోసం జీవితమే అర్పించిన బాపూజీ

**మూడు ఉద్యమాల్లో చెరగని ముద్ర.. కొండా లక్ష్మణ్ బాపూజీకి ఘన నివాళి**

**గుండాల కాంగ్రెస్ కార్యాలయంలో ఘనంగా 110వ జయంతి వేడుకలు**

**క్రైమ్ మిర్రర్, యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో:-** స్వాతంత్ర్య సమరయోధుడిగా.. నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేక పోరాట యోధుడిగా.. ప్రత్యేక తెలంగాణ ఉద్యమ నేతగా.. మూడు కీలక దశల్లో ప్రజల కోసం పోరాడిన మహనీయుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ అని గుండాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇమ్మడి దశరథ గుప్తా అన్నారు. ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 110వ జయంతిని పురస్కరించుకుని గుండాల మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

**"కొండా లక్ష్మణ్ బాపూజీ జీవితం.. పోరాటమే ఒక చరిత్ర"!**

స్వాతంత్ర్య పోరాటం నుంచి నిజాం వ్యతిరేక ఉద్యమం వరకు, అక్కడి నుంచి ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమం వరకు బాపూజీ చేసిన పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని దశరథ గుప్తా పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో ఆయన పోషించిన పాత్రను గుర్తు చేసుకున్నారు. రాజకీయ నాయకుడిగా, రాజనీతిజ్ఞుడిగా, ప్రజా ఉద్యమకారుడిగా ఆయనకు ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. బాపూజీ ఆశయాలను నేటి తరం ఆదర్శంగా తీసుకుని ప్రజాసేవలో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పోడిచేటి వెంకన్న గౌడ్, రాష్ట్ర హజ్ కమిటీ సభ్యులు ఎండి షర్ఫొద్దిన్, పీఏసీఎస్ డైరెక్టర్ అన్నపర్తి యాదగిరి, గుండాల కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు మదూరి నరేష్ రెడ్డి, నూనెగూడెం గ్రామ శాఖ అధ్యక్షులు గన్న సురేందర్ రెడ్డి, అత్తి భాస్కర్, బింగి నాగేష్, మధుకర్ రెడ్డి, దేవరాయ రమేష్, సిరాజుద్దీన్, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.






## ఆమనగల్లు అభివృద్ధికి మరిన్ని నిధులు తీసుకొస్తాం..

**ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఆధ్వర్యంలో పట్టణం అభివృద్ధి**

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి (అమనగల్లు):** కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఆధ్వర్యంలో ఆమనగల్లు మున్సిపాలిటీ దినదినాభివృద్ధి చెందుతోందని మున్సిపల్ చైర్మన్ పత్య నాయక్ అన్నారు. ఆమనగల్లులో అదనపు సివిల్ కోర్టు మంజూరు కావడం హర్షణీయమని పేర్కొన్నారు. అదనపు సివిల్ కోర్టు అందుబాటులోకి రావడంతో దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన కక్షిదారులకు ప్రయాణ భారం, సమయం తగ్గడంతో పాటు ఆమనగల్లులో వ్యాపార కార్యకలాపాలు కూడా మరింత అభివృద్ధి చెందే అవకాశం ఉందన్నారు. సుమారు వారం రోజుల క్రితం పట్టణ అభివృద్ధి పనుల కోసం రూ.2 కోట్ల నిధులు మంజూరయ్యాయని, ప్రస్తుతం పలు ప్రాంతాల్లో సీసీ రోడ్డు పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. రాబోయే రోజుల్లో ఆమనగల్లుకు మరిన్ని ప్రభుత్వ కార్యాలయాలు తీసుకురావడంతో పాటు పట్టణ అభివృద్ధికి అవసరమైన మరిన్ని నిధులు సాధిస్తామని పత్య నాయక్ అన్నారు. ప్రజల సహకారంతో ఆమనగల్లు మున్సిపాలిటీని అభివృద్ధిలో అగ్రభాగాన నిలిపేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి మానయ్య, పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, శివలింగం, కో-ఆపరేటివ్ ఖాదర్, ఏఎంసీ డైరెక్టర్ శ్రీశైలం, ధోనికుమార్, మహేష్, శివ తదితరులు పాల్గొన్నారు.

## రంగదామునిపల్లిలో ఘనంగా ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు...!

**జగిత్యాల జిల్లా బ్యూరో (క్రైమ్ మిర్రర్):** గొల్లపల్లి మండలం రంగదామునిపల్లి గ్రామంలో శ్రీ ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా నిర్వహించారు. పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు గుంటుకుల మహేందర్ అధ్యక్షతన జరిగిన ఈ వేడుకల్లో గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, పద్మశాలి సేవా సంఘం పాలకవర్గ, కార్యవర్గ సభ్యులు, కుల బాంధవులు,గ్రామ పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో సహకరించిన ప్రతి ఒక్కరికీ మరియు విచ్చేసిన అతిథులందరికీ నిర్వాహకులు పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



## ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి



**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మండలం చిన్నకాపర్తిలో ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలుస్వాతంత్ర్య సమరయోధులు, తెలంగాణ సాధన కోసం మంత్రి పదవిని త్యజించిన త్యాగధనులు శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా చిన్నకాపర్తి గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆవుల సుందర్ యాదవ్ మాట్లాడుతూబాపూజీ చూపిన త్యాగం, నిజాయితీ నేటి యువతకు ఆదర్శమని అన్నారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు రుద్రారపు లక్ష్మణ్, ఈరమళ్ళ దయాకర్, గ్రంథాలయ చైర్మన్ కొండ శేఖర్ , నాయకులు వలిగొండ సత్యనారాయణ, పల్లపు ప్రశాంత్, రూపని ఇదయ, రూపని బిక్షం, దుర్గయ్య, ఫీల్డ్ ఆఫీసర్ వీరమల్ల ఉషారాణి ,యాదయ్య గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# చిట్యాల లో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు

### భక్త మార్కండేయ పద్మశాలి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో.

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల, భక్త మార్కండేయ పద్మశాలి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పట్టణంలోని ముప్పా మల్లారెడ్డి ఫంక్షన్ హాల్ లో స్వాతంత్ర సమరయోధులు కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను ఆదివారం నిర్వహించారు. చేనేత సహకార సంఘాల బలోపేతానికి, పద్మశాలి సమాజానికి ఆయన చేసిన సేవలను పలువురు వక్తలు కొనియాడారు. తొలి, మలిదశ తెలంగాణ ఉద్యమాల్లో చురుకుగా పాల్గొని తన యావదాస్తిని సమాజ సేవకే అంకితం చేశారని గుర్తు చేశారు. ఆయన రాజకీయ జీవితం నేటితరం రాజకీయ నాయకులకు ఆదర్శప్రాయమని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో చిట్యాల భక్త మార్కండేయ పద్మశాలి సంక్షేమ సంఘం అధ్యక్షులు జెల్లా మనోహర్, ప్రధాన కార్యదర్శి గంజి వెంకటేశం, కోశాధికారి కుకుడాల గోవర్ధన్, గౌరవ సలహాదారులు చేపూరి శ్రీనివాస్, జెల్లా సత్తయ్య, ఈపూరి యాదగిరి, యోగ గురూజీ పున్న పాండుజీ, చిట్యాల చేనేత సహకార సంఘం అధ్యక్షులు గంజి సుధాకర్, ప్రధాన కార్యదర్శి చెరుపల్లి శ్రీనివాస్, కోశాధికారి కోట రాంబాబు, పద్మశాలి కుల పెద్దలు సంగిశెట్టి సహదేవులు, గంజి గోవర్ధన్, కస్తూరి కృష్ణమోహన్, సంగిశెట్టి మనోహర్, గంజి కనకయ్య, సూరేపల్లి సూర్య నారాయణ, మూడ వెంకటాద్రి, తడక మురళి, వడ్డేపల్లి రాములు, గంజి తులసి, మిరియాల నరేందర్, వనం దశరథ, మిరియాల సత్యనారాయణ, రచ్చ దామోదర్, గుజ్జరి యాదగిరి, గంజి అంజయ్య, మిర్యాల రామాంజనేయులు, గంజి యాదగిరి, ఆనందం యాదగిరి, గండూరి రమేష్, పిల్లలమర్రి కృష్ణ, మిరియాల నరేష్, గండూరి శ్రీనివాస్, మిర్యాల గణేష్, మిర్యాల గోవర్ధన్, సంగిశెట్టి సదానందం, తడక సాయి, తదితరులు పాల్గొన్నారు.



# తహసీల్దార్‌పై వరుస ఆరోపణలు..!

- ఆకుతోటపల్లిలో 5 ఎకరాల భూమిపై అనుమానాలు
- వెంచర్ వివాదంలో రూ.5 లక్షల డీల్ అంటూ ప్రచారం
- గ్రీన్‌ఫీల్డ్ రోడ్డు పక్క భూములపై బినామీల కన్ను..?
- సిబ్బంది ద్వారా వసూళ్ల ఆరోపణలు.. సమగ్ర విచారణ చేయాలని ప్రజల డిమాండ్.

**క్రైమ్ మిర్రర్ (రంగారెడ్డి జిల్లా ప్రతినిధి ):** రంగారెడ్డి జిల్లా అమనగల్ తహసీల్దార్ కార్యాలయ పరిధిలో అధికారుల వ్యవహారశైలిపై వరుస ఆరోపణలు వెలువడుతున్నాయి. గతంలో అమనగల్ రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వహించిన ప్రస్తుత తహసీల్దార్‌పై అక్రమ ఆస్తులు కూడబెట్టారంటూ మండల ప్రజల్లో చర్చ జరుగుతోంది. ఆకుతోటపల్లి రెవెన్యూ పరిధిలో సుమారు ఐదు ఎకరాల భూమిని తక్కువ ధరకు కొనుగోలు చేసి, ఇతరుల పేర్లపై రిజిస్ట్రేషన్ చేయించారనే ఆరోపణలు స్థానికంగా వినిపిస్తున్నాయి. ఈ భూమి లావాదేవీలపై సమగ్ర విచారణ జరిపితే వాస్తవాలు వెలుగులోకి వస్తాయని పలువురు కోరుతున్నారు. అదేవిధంగా అమనగల్ తహసీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన అనంతరం పెద్ద మొత్తంలో అవినీతి సొమ్మును కూడబెట్టారంటూ కొందరు మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. తాజాగా ఓ వెంచర్ వివాదానికి సంబంధించి రూ.5 లక్షల మేరకు డీల్ కుదిరిందంటూ మున్సిపాలిటీ పరిధిలో ప్రచారం జరుగుతోందని, దీనిపై అధికారులు విచారణ జరిపి వాస్తవాలను తేల్చాలని ప్రజలు కోరుతున్నారు.

### గ్రీన్‌ఫీల్డ్ రోడ్డు పక్క భూములపై కన్ను..?



గ్రీన్‌ఫీల్డ్ రోడ్డు నిర్మాణంతో పరిసర ప్రాంతాల్లో భూముల విలువ పెరుగుతున్న నేపథ్యంలో రోడ్డు పక్కన ఉన్న భూములపై కొందరు దృష్టి సారించారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. తహసీల్దార్‌కు సంబంధించిన బినామీలు రియల్ ఎస్టేట్ వ్యాపారులతో కుమ్మక్కై వివాదాస్పద భూములను తమ ఆధీనంలోకి తీసుకునేందుకు ప్రయత్నిస్తున్నారనే విమర్శలు మండల ప్రజల నుంచి వ్యక్తమవుతున్నాయి. వివాదాల్లో ఉన్న భూముల వివరాలను తెలుసుకుని, వాటిపై కన్నేసి కబ్జా చేసేందుకు ప్రయత్నాలు




జరుగుతున్నాయంటూ పలువురు ఆరోపిస్తున్నారు. ఈ నేపథ్యంలో గ్రీన్‌ఫీల్డ్ రోడ్డు పరిధిలోని భూముల రికార్డులు, లావాదేవీలను ఉన్నతాధికారులు సమగ్రంగా పరిశీలించాలని ప్రజలు కోరుతున్నారు.

### స్లాట్‌ల పేరుతో వసూళ్ల ఆరోపణలు

ఇక రెవెన్యూ కార్యాలయంలో స్లాట్‌ల పేరుతో ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని, సిబ్బంది ద్వారా నిత్యం డబ్బులు వసూలు చేస్తున్నారంటూ పలువురు ఆరోపిస్తున్నారు. కార్యాలయానికి వచ్చే ప్రజల నుంచి వివిధ పనుల పేరుతో డబ్బులు డిమాండ్ చేస్తున్నారనే ఫిర్యాదులు ఉన్నప్పటికీ పరిస్థితిలో మార్పు కనిపించడం లేదని వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తహసీల్దార్‌పై వస్తున్న భూ లావాదేవీలు, ఆస్తులు, వెంచర్ వివాదం, గ్రీన్‌ఫీల్డ్ రోడ్డు పక్క భూములు, సిబ్బంది ద్వారా వసూళ్ల ఆరోపణలపై ఉన్నతాధికారులు సమగ్ర విచారణ చేపట్టాలని మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.ఇవే కాకుండా రావిరాళ లో వివాద స్పదా భూమి 5 ఎకరాలు బినామీల పేరిట రిజిస్ట్రేషన్ బాగోతం ఆధారాలతో మరో కథనం తో మీ ముందుకు.

# రంగదమునిపల్లిలో ఘనంగా కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు...!

**జగిత్యాల జిల్లా బ్యూరో (క్రైమ్ మిర్రర్):** గొల్లపల్లి మండలం రంగదమునిపల్లి గ్రామంలో తెలంగాణ తొలి తరం ఉద్యమకారుడు, పద్మశాలి ముద్దుబిడ్డ ప్రొఫెసర్ కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను పద్మశాలి బాంధవులు మరియు గ్రామ ప్రజలు అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక ప్రజా ప్రతినిధులు, గ్రామ పెద్దలు ముఖ్య అతిథులుగా విచ్చేశారు. తొలుత కొండ లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం, చేనేత కార్మికుల సంక్షేమం కోసం కొండ లక్ష్మణ్ బాపూజీ చేసిన పోరాటాలు మరువలేనివని కొనియాడారు. మంత్రి పదవిని సైతం తృణప్రాయంగా త్యాగ చేసి, ప్రత్యేక తెలంగాణ కోసం ఆనాడు ఆయన తీసుకున్న నిర్ణయం



ఎందరికో స్ఫూర్తిదాయకమన్నారు. నేటి యువత బాపూజీ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘ బాంధవులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, యువకులు మరియు పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రపంచ పర్యాటక దినోత్సవశీలో

### జిల్లాస్థాయి ద్వితీయ బహుమతి పొందిన

### సంస్థాన్ ప్రభుత్వ జూనియర్ కాలేజీ విద్యార్థులు

**క్రైమ్ మిర్రర్, సంస్థాన్ నారాయణపురం:-** ప్రపంచ పర్యాటక దినోత్సవంలోభాగంగా నిర్వహించిన కార్యక్రమంలో జిల్లాస్థాయిలో ద్వితీయ బహుమతి పొందిన ప్రభుత్వ జూనియర్ కళాశాల సంస్థాన్ నారాయణపురం విద్యార్థులకు యాదాద్రి భువనగిరి జిల్లా ఎడిషనల్ కలెక్టర్ ఏ



భాస్కరరావు, యాదాద్రి భువనగిరి జిల్లా డిఐఈఓ సురేష్ రెడ్డి చేతుల మీదుగా బహుమతి ప్రధానం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ బీ మాతేశ్వరి విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ బీ మాతేశ్వరి స్టూడెంట్ కౌన్సిలర్,బి మంగ్యా నాయక్, అధ్యాపక బృందం మాధవి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ ఎయిర్‌పోర్టుకు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు పెట్టాలి: చౌటపల్లి తిరుపతి డిమాండ్



**జగిత్యాల జిల్లా (క్రైమ్ మిర్రర్ ప్రతినిధి):** వరంగల్‌లో నూతనంగా ఏర్పాటు చేయనున్న ఎయిర్‌పోర్టుకు తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిప్రదాత, ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు పెట్టాలని గొల్లపల్లి మండలం పద్మశాలి సంఘం నాయకులు చౌటపల్లి తిరుపతి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... దేశ స్వాతంత్ర్య పోరాటంలోనూ, తెలంగాణ విముక్తి ఉద్యమంలోనూ బాపూజీ పాత్ర చిరస్మరణీయమని కొనియాడారు.

**బాపూజీ పోరాట పటిమ - త్యాగాలు:**


క్విట్ ఇండియా ఉద్యమం: 1942లో బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా సాగిన క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొని ఆయన జైలు జీవితం గడిపారు. నిజాం పాలనకు వ్యతిరేకంగా: నిజాం నిరంకుశ పాలనను ఎదిరించి, తెలంగాణ విముక్తి కోసం అలుపెరగని పోరాటం చేశారు. మంత్రి పదవి త్యాగం: తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన ఉద్య మద్దతుగా తన మంత్రి పదవిని సైతం తృణప్రాయంగా త్యాగం చేసిన నిస్వార్థ నాయకుడు. సమాజం కోసం జీవితాంతం పరితపించిన మహనీయుని సేవలకు తగిన గుర్తింపుగా, వరంగల్ ఎయిర్‌పోర్టుకు "ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ ఎయిర్‌పోర్ట్"గా నామకరణం చేయాలని తిరుపతి కోరారు. ఆయన ఆశయాలు, త్యాగాలు భవిష్యత్ తరాలకు ఎప్పటికీ స్ఫూర్తినిచ్చేలా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# శంకర్పల్లి మున్సిపల్ లో లడ్డు వేలం పాటలో లడ్డు దక్కించుకున్న వెలిమల జంగారెడ్డి

**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి :** శంకర్పల్లి మున్సిపల్ సాయి నగర్ యువ గణేష్ ఆధ్వర్యంలో 13 రోజులు గణపతి పూజ అందుకొని దేవుని ప్రసాదం లడ్డు వేలం పాటలో మొదటి లడ్డు వేలం పాటలో 1,72,000 కు పూలపల్లి చెందిన వెలుమల జంగారెడ్డి దక్కించుకున్నాడు రెండో లడ్డు రోహిత్ రెడ్డి ఒక్క లక్ష 11 వేలకు వేలంపాటలో తీసుకున్నాడు. మూడవ లడ్డు సాయి ప్రీతం అనిరుద్ రెడ్డి 80000 కు వేలం పాట పాడి లడ్డు దక్కించుకున్నారు లడ్లు తీసుకున్న వాళ్లు మాకు ఎంతో సంతోషంగా ఉందని వేలంపాటలో పాడి దక్కించుకున్నందుకు ఆనందించారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కాలే యాదయ్య శంకర్పల్లి మున్సిపల్ చైర్మన్ శాత ప్రవీణ్ కుమార్, మండల కాంగ్రెస్ ప్రెసిడెంట్ గోపాల్ రెడ్డి శంకర్పల్లి కాంగ్రెస్ ప్రెసిడెంట్ చంద్రమౌళి కౌన్సిలర్ చంద్రశేఖర్ మాజీ కౌన్సిలర్ పార్టీ బాలకృష్ణ ఈ కార్యక్రమంలో కాలనీవాసులు సూర్యనారాయణ పరమేశ్వర్ రాజేశ్వర్ గౌడ్ బిక్షపతి శంకర్ రఘునందన్ రెడ్డి బాలు పంతులు ప్రమోద్ సంజీవ కరీం కుమార్ ధను శ్రీనివాస్ రెడ్డి కాలనీవాసులు మహిళలు యువకులు భారీగా పాల్గొన్నారు తదుపరి ఆట నృత్యాలతో సంబరాలు జరుపుకున్నారు వినాయకుని నిమజ్జనం చేయడం జరిగింది



# ఘనంగా కొండా లక్ష్మణ్ బాబూజీ జయంతి వేడుకలు




7వ వార్డులో సీసీ రోడ్డు నిర్మాణం



**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలో సీఎస్ఆర్ నిధులతో 7వ వార్డులో గ్రామ ఉపసర్పంచ్ అంతటి స్వప్న సత్తయ్య ఆధ్వర్యంలో సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టారు. అనంతరం కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి గ్రామ సర్పంచ్ బొంతల చంద్రారెడ్డి నివాళు లర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కొండా లక్ష్మణ్ బాపూజీ తెలంగాణ కోసం చేసిన త్యాగాలు, సేవలు యువతకు ఆదర్శమని, ఆయన ఆశయాలను కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బొంతల అంజిరెడ్డి,అంతటి పారిజాత నరసింహ,నాతి కిరణ్ కుమార్, ఆరూరి సునీత రవి,మలం మహేష్,బద్దం మల్లేష్,గోలి శంకరయ్య,ఆరూరి శంభయ్య, గోలి స్వామి తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామ పంచాయతీ ఆవరణలో తెలంగాణ జాతిపిత, ముద్దుబిడ్డ శ్రీ ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పెద్దకాపర్తి గ్రామ సర్పంచ్ కాటం వెంకటేశం బాపూజీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు అనంతరం ఆయన మాట్లాడుతూ సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు చిన్న మల్లయ్య ,ఏఎంసీ చైర్మన్ నర్ర వినోద మోహన్ రెడ్డి , ఉపసర్పంచ్ ఓర్సు సైదులు, చేనేత సహకార సంఘం అధ్యక్షుడు గుజ్జరి యాదగిరి , కోశాధికారి గంజి శ్రీను తో పాటు వార్డు సభ్యులు జెల్ల ప్రశాంత్, తెల్సూరి నరసింహ, ఏర్పుల కుర్రు యాదయ్య, నీలకంఠం లింగస్వామి, చేకూరి గణేష్, సాగర్ల నాగరాజు, ఏర్పుల వెంకన్న, జెల్ల పురుషోత్తం, జెల్ల నరసింహ, గంజి భాస్కర్, పున్న వెంకటేశం, జెల్ల రామలింగం, జెల్ల తిరుమలయ్య, ఏర్పుల రాకేష్, నందిపాటి కృష్ణ, మోర స్వామి, చేకూరి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## చేనేత సహకార సంఘాలలో క్యాష్ క్రెడిట్ ను మాఫీ చేయాలి

**క్రైమ్ మిర్రర్, సంస్థాన్ నారాయణపురం:-** రాష్ట్రవ్యాప్తంగా ఉన్న చేనేత సహకార సంఘాలలో క్యాష్ క్రెడిట్ ను మాఫీ చేయాలని చేనేత సహకార సంఘాలలో నిలువ ఉన్న వస్త్రాలను కొనుగోలు చేసి చేనేత కార్మికులకు పని కల్పించాలని నారాయణపూర్ చేనేత సహకార సంఘం అధ్యక్షుడు చిలుకూరి శ్రీనివాస్ అన్నారు. ఆదివారం సంఘ 51 వ సాధారణ 55వ వార్షిక మహాసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే సంఘాలకు క్యాస్కెట్ను మాఫీ చేయాలని తెలిపారు. నల్లగొండ జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ నారాయణపురశీ బ్రాంచ్ మేనేజర్ శేఖర్ రెడ్డి మాట్లాడుతూ వ్యవసాయం తర్వాత చేనేత రంగం గొప్ప రంగమని తెలిపారు తమ బ్యాంకు ద్వారా చేనేత కార్మికులకు అన్ని విధాలుగా సహాయపడతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షుడు సురేపల్లి జనార్ధన్ మార్కండేశ్వర దేవాలయం అధ్యక్షుడు సురపల్లి కుచేల్, సంఘ ఉపాధ్యక్షులు పగిడిమర్రి విష్ణు కోశాధికారి సమిశెట్టి అనంత,కార్యవర్గ సభ్యులు మేకని యాదగిరి, వంగరి రఘు, గోశిక స్వామి సూరపల్లి రాములు దువ్వ విజయలక్ష్మి మేనేజర్ పిడం వెంకటేశం చేనేత కార్మికులు పారిశ్రామికులు తదితరులు పాల్గొన్నారు



# హన్మాపూర్ దళిత యువకులపై దాడి చేసిన పెత్తందారులను తక్షణమే అరెస్టు చేయాలి

- పోలీసులు రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గకుండా చట్టపరంగా దుండగులను శిక్షించాలి
- దళితులకు అండగా హన్మాపూర్ లో పర్యటించిన సామాజిక సంఘాల నేతలు
- 48 గంటల్లో అరెస్టు చేయకపోతే డిఎస్పి ఆఫీస్ ను ముట్టడిస్తాం
- కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టీ స్కైలాబ్ బాబు

**క్రైమ్ మిర్రర్, యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో:-** భువనగిరి మండలం హన్మపురం గ్రామంలో దళిత యువకులను వినాయక నిమజ్జనం సందర్భంగాసెప్టెంబర్ 23న మంగళవారం తెల్లవారుజామున కులం పేరుతో దూషించి దాడి చేసి హత్యాయత్నానికి పాల్పడిన ఆ గ్రామ పెత్తందారులు ఏనుగు రాజశేఖర్ రెడ్డి మహిపాల్ రెడ్డి మరో 10 మంది నీ తక్షణమే ఎస్సీ ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం కింద అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి స్కైలాబ్ బాబు సామాజిక సంఘాల నేతలు పోలీసు ఉన్నతాధికారులను డిమాండ్ చేశారు. ఆదివారం భువనగిరి మండలం హన్మాపూర్ గ్రామంలో బాధిత దళితులకు అండగా సామాజిక ఉద్యమ నేతలు పర్యటించారు. దాడికి గురైన బండారి మనోజ్ బండారు జస్వంత్ లను పరామర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు అనంతరం జరిగిన దళితుల ఆత్మగౌరవ సభకు కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి అన్నంపట్ల కృష్ణ అధ్యక్షత వహించారు.బాధిత దళితులు పెద్ద సంఖ్యలో గుమిగూడారు. కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టీ స్కైలాబ్ బాబు విజ్ఞాన దర్శిని రాష్ట్ర అధ్యక్షులు బొల్లి ఆదామ్ రాజ్. సీనియర్ దళిత ఉద్యమ నాయకుడు బట్టు రామచంద్రయ్య పీపుల్స్ మానిటరింగ్ కమిటీ రాష్ట్ర కన్వీనర్ సుర్వంగ శివలింగం కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు దుబ్బ లింగం ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు రవి వర్ధన్ మాజీ సభ్యులు బర్రె సుదర్శన్ బీఎస్పీ జిల్లా నాయకులు బాసాని మహేందర్ తదితరుల బృందం ఆ గ్రామంలో పర్యటించింది.బాధితులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి స్కైలాబ్ బాబు మాట్లాడుతూ సెప్టెంబర్ 23న ఉదయం నాలుగు గంటల సమయంలో డిజె ఆపరేటర్దళిత యువకుడు చరణ్ టైం అయిపోయిందని ఎంత వేడుకొన్న వినలేదని వినాయక నిమజ్జనం సందర్భంగా మద్యం మత్తులో ఉన్న ఆ గ్రామ పెత్తందారులు వినలేధని తన మిత్రుడు బండారు మనోజ్ కి ఫోన్ చేసి మీ సొంత ఊరు వాళ్ళు కాబట్టి మీరు చెప్పండని కోరినందుకుగాను అక్కడికి వెళ్లిన బండారు మనోజ్ ను మాదిగ లం. కొడుకా నీకేం పని నువ్వెందుకు వచ్చావు రా ఇక్కడికి అని పదిమంది ఒకేసారి మూకుమ్మడిగా మీద బడి కింద పడేసి కొట్టి హత్యాయత్నానికి పాల్పడ్డారని చెప్పారు ఈ ఘటనపై గ్రామ సర్పంచ్ భర్త ,ఉప సర్పంచ్ రాజీ చేయించడానికి ప్రయత్నించారు. కానీ దాడి చేసిన వారు తప్పు ఒప్పుకోవడానికి అదనా మాదిగలకు క్షమాపణ చెప్పాలా? సారీ చెప్పాలా? అనే ఉద్దేశంతో అక్కడికి రాలేదన్నారు. దీనిపై సెప్టెంబర్ 26న భువనగిరి పోలీస్ స్టేషన్లో బాధితులు ఫిర్యాదు చేశారనీ అన్నారు పోలీసులు ఫిర్యాదు స్వీకరించిన తర్వాత ఎఫ్ఐఆర్ నమోదు చేసి నిందితులను అరెస్టు చేయాలి కానీ ఆ గ్రామానికి పోలీసులు నేటి వరకు వెళ్లలేదన్నారు.అరెస్టు చేయలేదనీ వెంటనే ఫిర్యాదులో పేర్కొన్న విధంగా కులం పేరుతో దూషించి దాడి హత్యాయత్నానికి పాల్పడిన సెక్షన్స్ నమోదు చేసి వారందరినీ వెంటనే అరెస్టు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్రంలో వినాయక నిమజ్జనం సందర్భంగా దళితులపై విపరీతమైన దాడులు దౌర్జన్యాలు ఎదుర్కొన్నారని చెప్పారు రాజ్యాంగబద్ధంగా చట్టం ముందు అందరూ సమానులే అని





చెప్పి భారత రాజ్యాంగంలో ఆర్టికల్ 14 పేర్కొంటున్నప్పటికీ ఎందుకు ఈ దాడులు జ ర ు గ ు త ు న్నా య ు ని విమర్శించారు దళితులపై దాడి జరిగితే భువనగిరి ఎంపీ ఎమ్మెల్యే ఎమ్మెల్యేలు రాజ్యాంగబద్ధంగా బాధిత దళితులకు అండగా నిలుస్తారా? లేదా తమ కుల ఆధిపత్య వర్గాల పక్కన నిలబడతారా? తేల్చుకోవాలని డిమాండ్ చేశారు డీఎస్పీ వెంటనే ఆ గ్రామాన్ని సందర్శించి పూర్తిస్థాయి దర్యాప్తు జరపాలని, సోషల్ మీడియా వీడియో ఆధారంగా ఆ దుండగులందర్నీ కచ్చితంగా అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. పోలీసులు ఏ రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గకుండా పారదర్శకంగా చట్టబద్ధంగా అరెస్టు చేసి శిక్షించాలని డిమాండ్ చేశారు. దళితులపై జరుగుతున్న దాడులను అరికట్టడానికి ఉన్న చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలని కోరారు. జిల్లాలోని అన్ని సామాజిక ప్రజాసంఘాలతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తామన్నారు. 48గంటల్లో అరెస్టు చేయకపోతే డి ఎస్ పి ఆఫీసు ముట్టడిస్తామని హెచ్చరించారు. విజ్ఞానదర్శిని రాష్ట్ర అధ్యక్షులు బొల్లి ఆదం రాజ్ పిఎంసి రాష్ట్ర కన్వీనర్ సుర్వంగ శివలింగం సీనియర్ దళిత నాయకులు బట్టు రామచంద్రయ్య, ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు రవివర్ధన్ బర్రె సుదర్శన్ బీఎస్పీ నాయకులు బాసాని మహేందర్ లు మాట్లాడుతూ చట్టం ముందు అందరూ సమానులేనని రాజ్యాంగంలో పేర్కొన్నప్పటికీ కులం పేరుతో దూషించడం ఏమిటని?ప్రశ్నించారు. దాడి చేసిన వారి కులంలో పుట్టిన నాటి నేతలు ఈ నల్గొండ భువనగిరి ప్రాంతాలకు చెందిన రావి నారాయణరెడ్డి భీమిరెడ్డి నరసింహారెడ్డి ఆరుట్ల రామచంద్రారెడ్డి వంటి అనేకమంది మనుషులందరూ సమానంగా పేదల బతుకులు మారాలని ఆ తరగతుల్లో పుట్టి కృషి చేసిన సంగతి వీరికి ఎందుకు వంటబట్టలేదని విమర్శించారు మనుషులంతా సమానమే అనే భావన 80 ఏళ్లు గడిచినప్పటికీ ఎందుకు మానసిక పరివర్తన జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు పవిత్రమైన దేవుడి పండగ అంటూ ప్రాణాలు తీసే వైపుకు ఎందుకు ప్రయాణం జరుగుతుందని విమర్శించారు చట్టబద్ధంగా తక్షణమే దుండగులను అరెస్టు చేసి కఠినంగా శిక్షించకపోతే ఆందోళనలు ఉదృతం చేస్తామని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు దుబ్బ లింగం గ్రామ దళిత కుల పెద్దమనిషి మహేందర్ గ్రామ యువకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు....



## రామప్పను దర్శించుకోవడం నా అదృష్టం

సినినటుడు బండారు మాణిక్ రెడ్డి



**వెంకటాపూర్ (రామప్ప), క్రైమ్ మిర్రర్:** ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన యునెస్కో గుర్తింపు పొందిన పాలంపేట గ్రామంలోని రామప్ప దేవాలయాన్ని దర్శించుకోవడం నా అదృష్టమని సినీ నటుడు బండారు మాణిక్ రెడ్డి అన్నారు. ఆదివారం సినీ నటుడు, కమెడియన్ మాణిక్ రెడ్డి రామప్ప దేవాలయాన్ని దర్శించుకుని మాట్లాడుతూ... శిల్పాలలో శాస్త్రీయ సాంకేతిక విజ్ఞానం కనబడుతుందని తెలిపారు. ఇలాంటి దేవాలయాలు భవిష్యత్తు తరాలకు ఆదర్శనీయమని అన్నారు. ఆలయ అర్చకులు హరీష్ శర్మ, ఉమాశంకర్ వారికి ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. టూరిజం గైడ్ గోరంట్ల విజయ్ కుమార్ ఆలయ చరిత్ర, శిల్పకళ వైభవం, కాకతీయుల చరిత్ర గురించి వివరించారు. కాగా మాణిక్ రెడ్డి అరవింద సమేత వీరరాఘవ, ఆలా వైకుంఠ పురం, గుంటూరు కారం, లక్కీ భాస్కర్ తథితర సినిమాలలో నటించారు. అనంతరం రామప్ప చెరువును సందర్శించి పర్యాటక శాఖ బోట్లలో బోటింగ్ చేశారు. మాణిక్ రెడ్డి వెంట ఈవో ఇమ్మడి భాస్కర్, టూరిస్ట్ పోలీసులు, శ్రీకాంత్, బద్రు, శ్రీనివాస్, పురావస్తు, దేవాదాయ, టూరిజం శాఖల సిబ్బంది తదితరులు ఉన్నారు.

## ఘనంగా ఉద్యమకారుల తొమ్మిదవ ఆవిర్భావ దినోత్సవం

హాజరైన వలిగొండ ఉద్యమకారుల ఫోరం నాయకులు

**క్రైమ్ మిర్రర్, యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో:-** ఉద్యమకారుల ఫోరం 9వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఆదివారం యాదగిరిగుట్ట లోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఫంక్షన్ హాల్ జిట్టా బాలకృష్ణ రెడ్డి ప్రాంగణంలో ఉద్యమకారుల ఫోరం వ్యవస్థాపక చైర్మన్ చీమ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షుడు శీలం స్వామి గౌరవాధ్యక్షుడు కళ్లెం లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో వలిగొండ నుండి ఉద్యమకారులు ఫోరం ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షుడు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మారగోని శ్రీనివాస్ గౌడ్, జిల్లా గౌరవ సలహాదారులు బొడిగే సుదర్శన్, బత్తిని సహదేవ్ గౌడ్,గంధ మల్ల మల్లమ్మ, కొండూరు శ్రీరాములు, నీలమ్మ,చిలుగూరి సత్తిరెడ్డి, కన్నె కంటి శ్రీనివాస్ చారి,కదిరేణి స్వామి, బత్తిని రవి, మల్లం వెంకటేశం, పల్లెర్ల రామచందర్,ఎదురుగట్ల యాదగిరి, సందయ్య, తదితరులు పాల్గొన్నారు.



# బడుగు బలహీన వర్గాలలో జన్మించి నాటి అన్యాయాన్ని ధిక్కరించిన వీర వనిత ఐలమ్మ

**చాకలి ఐలమ్మ పోరాటం నేటి మహిళా లోకానికి స్ఫూర్తి కావాలి**

**ఐలమ్మ స్ఫూర్తితో మహిళలందరూ కలిసి బెల్ట్ షాపులు లేకుండా చేయాలి**

**చాకలి ఐలమ్మ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి**



**క్రైమ్ మిర్రర్, సంస్థాన్ నారాయణపురం:-** యాదాద్రి భువనగిరి జిల్లా,సంస్థాన్ నారాయణ పూరశీ మండల కేంద్రంలో శ్రీ వెంకటేశ్వర రజక సహకార సంఘం ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం తో కలిసి పాల్గొని వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఆవిష్కరించిన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి. ఈ సందర్భంగా కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి మాట్లాడుతూదబడుగు బలహీన వర్గాలలో జన్మించి నాటి అన్యాయాన్ని ధిక్కరించిన వీర వనిత ఐలమ్మ.చాకలి ఐలమ్మ పోరాటం నేటి మహిళా లోకానికి స్ఫూర్తి కావాలి. ఐలమ్మ స్ఫూర్తితో మహిళలందరూ కలిసి బెల్ట్ షాపులు లేకుండా చేయాలి మునుగోడు ప్రాంతం గత కొన్ని ఏళ్లనుండి నుండి సాగునీరు లేక ఎడారిలా మారింది. గత ప్రభుత్వం శివన్న గూడెం రిజర్వాయర్ ఏర్పాటు చేస్తానని శంకుస్థాపన చేసి మధ్యలోనే వదిలేసింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి సీఎం రేవంత్ రెడ్డి తో ఎన్నోసార్లు డిండి ప్రాజెక్టు నుండి వచ్చేలా ఏర్పాటు చేయాలని చెప్పాను.అదే విషయమై నకిరేకల్ సభలో సీఎంతో మాట్లాడి ఒప్పుకున్నాకే శాలువా కప్పాను దానికి కూడా రేవంత్ రెడ్డిని మొన్నటి వరకు తిట్టి మంత్రి పదవి కోసమే కలిసానని బద్నాం చేస్తుంద్రు. తనకు మంత్రి పదవి ఇవ్వడం అనేది సీఎం రేవంత్ రెడ్డి చేతిలో లేదని, అధిష్టానం చేతిలోనే ఉంది. ఎల్బీనగర్ నుండి పోటీ చేస్తే రేవంత్ రెడ్డి తో పాటు అధిష్టానం మంత్రి పదవి ఇస్తానని చెప్పిన, మునుగోడు ప్రాంతం కోసమే ఇక్కడి నుండి పోటీ చేశా. నియోజకవర్గ అభివృద్ధి కోసం సీఎంతో స్థానిక ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యంతో కలిసి మాట్లాడతాం మిగిలిన రెండు సంవత్సరాల కాలంలో నియోజకవర్గ సమస్యలని తీర్చి అభివృద్ధి చేసుకోవాలి..ఈ కార్యక్రమంలో చిట్యాల ఐలమ్మ జయంతి రాష్ట్ర కమిటీ ఉపాధ్యక్షులు ఉప్పల లింగస్వామి, రాచకొండ రమేష్ , శ్రీ వెంకటేశ్వర రజక సహకార సంఘం అధ్యక్షులు ఉప్పల వెంకటేష్ ,మాజీ ఎంపీపీ గుత్తా ఉమా ప్రేమ్ చందర్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ బుజ్జి ,నారాయణపురం గ్రామ సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి, నారాయణపురం మాజీ సర్పంచ్ కొన్ రెడ్డి నరసింహ , గ్రామ ఉప సర్పంచ్ పల్లె మల్లారెడ్డి , వార్డ్ సభ్యులు, పిఎసిఎస్ డైరెక్టర్ ఉప్పల కృష్ణ, వివిధ గ్రామాల సర్పంచులు, వార్డ్ సభ్యులు ,ప్రజా ప్రతినిధులు, శ్రీ వెంకటేశ్వర రజక సహకార సంఘం కమిటీ సభ్యులు, విగ్రహ కమిటీ సభ్యులు, మండల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## ఉషా సోషల్ సర్వీసెస్ దక్షిణ భారతదేశ మేనేజర్ డాక్టర్ టి. రాజ్‌కుమార్ ను సన్మానించిన రవికుమార్

**క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల:** వికారాబాద్ జిల్లా కుల్కచర్లలో ఆసరా గ్రామీణాభివృద్ధి సామాజిక సంఘం కార్యాలయంను ఉషా సోషల్ సర్వీసెస్ దక్షిణ భారత దేశ మేనేజర్ డాక్టర్ టి రాజ్ కుమార్ శనివారం సందర్శించడం జరిగింది. వారిని ఆసరా గ్రామీణాభివృద్ధి సామాజిక సంఘం అధ్యక్షుడు జి రవికుమార్ శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ రాజ్‌కుమార్ మాట్లాడుతూ, మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడం, నైపుణ్యాభివృద్ధి, జీవనోపాధి సహాయం, సంపూర్ణ సమాజ అభివృద్ధి వంటి రంగాలపై దృష్టి సారిస్తూ, ఉషా సోషల్ సర్వీసెస్ చేపట్టిన మహిళా సాధికారత కార్యక్రమాలను వివరించారు. ఆసరా గ్రామీణాభివృద్ధి సామాజిక కార్య సంఘం అధ్యక్షుడు శ్రీ జి. రవికుమార్, తమ సంస్థను, దాని లక్ష్యాలను, కొనసాగుతున్న సామాజిక అభివృద్ధి కార్యక్రమాలను పరిచయం చేశారు.గ్రామీణ ప్రాంత నిరుపేద వర్గాల మహిళలకు సాధికారత, నైపుణ్యాభివృద్ధి, జీవనోపాధి అవకాశాలను బలోపేతం చేయడానికి ఉషా సోషల్ సర్వీసెస్‌తో కలిసి పనిచేయడాని చూసి ఆయన ఆసక్తిని వ్యక్తం చేశారు.

## బాపూజీ ఆశయాలు స్ఫూర్తిదాయకం:మల్లేష్ యాదవ్

**క్రైమ్ మిర్రర్,యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో:** చౌటుప్పల్ మండల కేంద్రంలో స్వర్గీయ ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను బీజేపీ ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి చినుకని మల్లేష్ యాదవ్ బాపూజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా మల్లేష్ యాదవ్ మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమంలో కొండా లక్ష్మణ్ బాపూజీ పోషించిన పాత్ర చిరస్మరణీయమన్నారు. బడుగు, బలహీన వర్గాల హక్కుల కోసం ఆయన చేసిన పోరాటం స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. సామాజిక న్యాయం, సమానత్వం కోసం బాపూజీ ఆశయాలను నేటి యువత ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఆయన సేవలను స్మరించుకోవడమే నిజమైన నివాళి అని అన్నారు. కార్యక్రమంలో ఓబీసీ పట్టణ అధ్యక్షుడు చీకురి సాయిరాం, గోశిక భావనఋషి తదితరులు పాల్గొన్నారు.



## జర్నలిస్టుల సంక్షేమమే లక్ష్యం

**టీయూడబ్ల్యూజేహెచ్-143 నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ సాయి కుమార్ సార**



**పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి సెప్టెంబర్ 27:** జర్నలిస్టుల వృత్తిపరమైన సమస్యల పరిష్కారం, వారి సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తామని టీయూడబ్ల్యూజే హెచ్-143 పటాన్‌చెరు నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ సాయి కుమార్ సార తెలిపారు. శనివారం పటాన్‌చెరు పట్టణంలో నిర్వహించిన సమావేశంలో టీయూడబ్ల్యూజే హెచ్-143 పటాన్‌చెరు నియోజకవర్గ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నమస్తే తెలంగాణ జర్నలిస్ట్ సాయి కుమార్ సార ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆదివారం ఆయన మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర, జిల్లా నాయకత్వానికి, జర్నలిస్టు మిత్రులకు కృతజ్ఞతలు తెలిపారు. జర్నలిస్టుల హక్కులు, సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా కృషి చేస్తామని పేర్కొన్నారు. నూతన కార్యవర్గ సభ్యులకు పలువురు జర్నలిస్టులు, నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.

## అనుమతులు లేకుండా ఇసుక తరలింపు.. టిప్పర్ సీజ్

**హత్నూర, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి సెప్టెంబర్ 27:** హత్నూర పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమంగా ఇసుక తరలిస్తున్న టిప్పర్‌ను పోలీసులు పట్టుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. శనివారం రాత్రి డే పెట్రోలింగ్‌లో భాగంగా దౌల్తాబాద్ చౌరస్తా వద్ద వాహనాల తనిఖీలు నిర్వహిస్తుండగా అశోక్ లేలాండ్ టిప్పర్ నెంబర్ టూ 08 ఖజీ 2466 ను ఆపి తనిఖీ చేశారు. టిప్పర్‌లో ఇసుక ఉండటంతో తరలింపునకు సంబంధించిన అనుమతి పత్రాలను పరిశీలించగా ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేనట్లు పోలీసులు గుర్తించారు. డ్రైవర్ షేక్ చాంద్ పాషా (39)ను విచారించగా.. ఇస్మాయిల్‌ఖాన్‌పేట నక్కవాగు నుంచి యజమాని ఆదేశాల మేరకు ఇసుకను గుమ్మడిదలకు తరలిస్తున్నట్లు తెలిపినట్లు పోలీసులు పేర్కొన్నారు. టిప్పర్‌ను పోలీస్ స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.





# సత్యమ్మకు కాట శ్రీనివాస్ గౌడ్ నివాళి

**పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి సెప్టెంబర్ 27:** ఇంద్రేశం మున్సిపాలిటీ పరిధిలోని పెద్దకంజర్ల గ్రామ మాజీ సర్పంచ్ సంజీవ్ రెడ్డి తల్లి సత్యమ్మ ఇటీవల మృతి చెందారు. ఈ సందర్భంగా ఆకురాతి కన్వెన్షన్‌లో నిర్వహించిన దశదినకర్మ కార్యక్రమానికి పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కాట శ్రీనివాస్ గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా సత్యమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. కుటుంబానికి అండగా ఉంటామని పేర్కొన్నారు.

# కడ్తాల్‌లో కేటీఆర్‌కు ఘన స్వాగతం

### పద్మశాలి సంఘం నాయకుడు అమృతం పాండు ఆధ్వర్యంలో ఘన సన్మానం

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి (కడ్తాల్):** నాగర్‌కర్నూల్ జిల్లా పర్యటన ముగించుకుని హైదరాబాద్‌కు తిరుగు ప్రయాణమైన బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌కు రంగారెడ్డి జిల్లా కడ్తాల్ మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పద్మశాలి సంఘం నాయకుడు అమృతం పాండు ఆధ్వర్యంలో కేటీఆర్‌ను శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు కేటీఆర్‌ను కలిసి అభినందనలు తెలిపారు. కేటీఆర్‌ను చూసేందుకు పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కంబాలపల్లి పరమేష్, ఆర్యవైశ్య నాయకుడు శ్రీనుగుప్తాతో పాటు బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రూ.72 వేలకు వినాయకుడి లడ్డూ ప్రసాదం వేలం

### అస్ బెస్టాస్ కాలనీలో ఘనంగా వినాయక నవరాత్రి వేడుకలు



**కూకట్ పల్లి, సెప్టెంబర్ 27 (క్రైమ్ మిర్రర్) :** ఆస్బెస్టాస్ కాలనీలో శ్రీ రేణుక ఎల్లమ్మ--నల్ల పోచమ్మ 29వ వినాయక యువజన సంఘం ఆధ్వర్యంలో వినాయక నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా శనివారం నిర్వహించిన శ్రీ వినాయక స్వామివారి లడ్డూ ప్రసాదం వేలం పాట ఉత్సాహభరితంగా సాగింది. వేలం పాటలో భక్తులు పోటాపోటీగా పాల్గొనగా, మొదటి లడ్డూ ప్రసాదాన్ని తిరుమల ట్రావెల్స్ అశోక్ రూ.72 వేల ధరకు దక్కించుకున్నారు. అలాగే రెండో లడ్డూ ప్రసాదాన్ని కృష్ణారెడ్డి రూ.41 వేలతో సొంతం చేసుకున్నారు. లడ్డూ ప్రసాదాన్ని దక్కించుకున్న భక్తులను నిర్వాహకులు అభినందించారు. వినాయకుడి ఆశీస్సులు అందరికీ ఉండాలని, కాలనీవాసులు సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో యువజన సంఘం సభ్యులు, కాలనీవాసులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేలం పాటను విజయవంతం చేశారు.

# మహేశ్వరం నియోజకవర్గ యువజన కాంగ్రెస్ కార్యనిర్వాహక సమావేశం



**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) :** రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి, రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఇన్‌చార్జ్ సయ్యద్ ఖలీద్ అహ్మద్, రాష్ట్ర కో-ఇన్‌చార్జ్ కె.ఆర్. భవ్య ఆదేశాల మేరకు, మహేశ్వరం నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వల్లపు సుభాన్ యాదవ్ ఆధ్వర్యంలో యూత్ కాంగ్రెస్ ఎగ్జిక్యూటివ్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షుడు నాగేందర్ రెడ్డి, జిల్లా ఇన్‌చార్జ్ రామ్‌చందర్ రెడ్డి, మండల అధ్యక్షుడు సర్పంచ్ రాజు, డివిజన్ అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. సమావేశంలో రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో యూత్ కాంగ్రెస్ మరింత చురుగ్గా ముందుకు వెళ్లే విధానం, యువతను పెద్దఎత్తున భాగస్వామ్యం చేయడం, పార్టీ సంస్థాగతంగా మరింత బలోపేతం చేయడం వంటి అంశాలపై చర్చించారు. అలాగే గిగ్ వర్కర్ల సమస్యలు, వారి హక్కులు, సంక్షేమం తదితర అంశాలపై చర్చించి, వారి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు యూత్ కాంగ్రెస్ తరపున కృషి చేయాలని నిర్ణయించారు. యువతకు అండగా నిలుస్తూ, ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా పనిచేసి యూత్ కాంగ్రెస్‌ను మరింత బలోపేతం చేయాలని నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

# రవీంద్రభారతిలో ఘనంగా ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు




**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 27 (క్రైమ్ మిర్రర్):** ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు--2026ను హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో ఘనంగా నిర్వహించారు. దంపేటి అనిత ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో నృత్యాంజలి కూచిపూడి నాట్యాలయం విద్యార్థులు, కళాకారులు కూచిపూడి నృత్య ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు. నృత్యాంజలి కూచిపూడి నాట్యాలయం గురువు కె. రాజేశ్వరి మార్గదర్శకత్వంలో విద్యార్థులు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ సేవలను స్మరించుకుంటూ ప్రత్యేక సాంస్కృతిక ప్రదర్శనలు అందించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ప్రతిభ కనబరిచిన శ్రీన్విత.కాసోజు కు బహుమతిని అందజేసి అభినందించారు. సంప్రదాయ నృత్యకళ ద్వారా ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ సేవలను, ఆశయాలను స్మరించుకోవడం అభినందనీయమని నిర్వాహకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న కళాకారులు, విద్యార్థులను నిర్వాహకులు అభినందించారు. కూచిపూడి నృత్య ప్రదర్శనలు కళాభిమానులను విశేషంగా ఆకట్టుకున్నాయి.

# మృతుడి కుటుంబానికి కాసు శ్రీనివాస్ రెడ్డి పరామర్శ

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి (తలకొండపల్లి):** తలకొండపల్లి మండలం లింగరావుపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు బక్కి నర్సింహ అనారోగ్య కారణాలతో శనివారం సాయంత్రం మృతి చెందారు. విషయం తెలుసుకున్న తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, లింగరావుపల్లి గ్రామ సర్పంచ్ కాసు శ్రీనివాస్ రెడ్డి మృతుడి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా నర్సింహ పార్థివదేహానికి పుష్పగుచ్ఛం ఉంచి నివాళులర్పించారు. మృతుడి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, ఈ విషాద సమయంలో వారికి మనోధైర్యం కలగాలని ఆకాంక్షించారు. అనంతరం నర్సింహ భార్య వనజకు తక్షణ ఆర్థిక సహాయంగా రూ.10 వేల నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బూత్కూరి వెంకట్ రెడ్డి, మాజీ సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్, ఎల్లమ్మ తిరుపతయ్య, వార్డు సభ్యులు లక్ష్మీదేవి, వెంకటయ్య, శేఖర్, సుమన్, యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు తిరుపతి, గ్రామ నాయకులు రాములు, రవి, టీంకు, ప్రదీప్ రెడ్డి, రబ్బానీ, శ్రీను, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.





# ఎల్లమ్మబండలో అంగరంగ వైభవంగా వినాయక నిమజ్జన వేడుకలు

### భక్తిశ్రద్ధలతో పాల్గొన్న పట్వారి శశిధర్.. రూ.1.20 లక్షలకు లడ్డూ వేలం

### ఆల్విన్‌కాలనీ డివిజన్ మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్

**కూకట్ పల్లి, సెప్టెంబర్ 27 (క్రైమ్ మిర్రర్) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఆల్విన్‌కాలనీ డివిజన్ ఎల్లమ్మబండలో వినాయక నిమజ్జన వేడుకలు ఆదివారం భక్తిశ్రద్ధలు, ఉత్సాహభరిత వాతావరణంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఇందిరాగాంధీ విగ్రహం సమీపంలో ఎల్లమ్మబండ వినాయక భక్తబృందం ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలకు ఉమ్మడి ఆల్విన్‌కాలనీ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పట్వారి శశిధర్, ఆల్విన్‌కాలనీ డివిజన్ మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు పొందారు. అనంతరం భక్తబృందం ఆధ్వర్యంలో నిర్వహించిన మహా ప్రసాదం లడ్డూ వేలంపాటలో సీనియర్ నాయకులు కాశీనాథ్ యాదవ్ రూ.1,20,000లకు లడ్డూను దక్కించుకున్నారు. తెలిపారు. కార్యక్రమానికి హాజరైన సీనియర్ నాయకులను నిర్వాహకులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం భక్తబృందం ఆధ్వర్యంలో నిర్వహించిన కోలాటం నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. పట్వారి శశిధర్‌తో పాటు నాయకులు, భక్తులు, కాలనీవాసులు కోలాటాలను వీక్షిస్తూ ఉత్సాహంగా పాల్గొన్నారు. భక్తుల జయజయధ్వానాల మధ్య గణనాథుడికి ఘనంగా వీడ్కోలు పలికారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు, వినాయక భక్తబృందం కమిటీ సభ్యులు, కాలనీవాసులు, మహిళలు, భక్తులు, పట్వారి శశిధర్ బృందం సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.